# దీక్ష కుంట్ల సెక్టార్ లోని పనికర గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో అక్షర అభ్యాసం

**● పనికర సర్పంచ్ కోల లక్ష్మణ్**



**తొలి అక్షరం/నెక్కొండ ఫిబ్రవరి 13:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం దీక్షకుంట సెక్టార్‌లోని పనికర గ్రామ అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య సాగింది. గ్రామ సర్పంచ్ కొల లక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఐసీడీఎస్ సూపర్వైజర్ కే. హేమలత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించిన సర్పంచ్ కొల లక్ష్మణ్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి కట్టుబడి ఉందన్నారు. చిన్నారుల పౌష్టికాహారం, గర్భిణీ స్త్రీలు, బాలింతలకు అందిస్తున్న సేవలు గ్రామీణ స్థాయిలో ఎంతో ఉపయోగకరంగా మారాయని పేర్కొన్నారు. అంగన్వాడి కేంద్రాలు గ్రామ అభివృద్ధికి పునాది రాళ్లుగా నిలుస్తున్నాయని తెలిపారు. అలాగే శాసనసభ్యులు బంతి మాధవరెడ్డి సహకారంతో అంగన్వాడి కేంద్రానికి నూతన భవనం మంజూరు చేయించే దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అంగన్వాడి పథకాల వల్ల గ్రామాల్లో తల్లీ-బిడ్డల ఆరోగ్యం మెరుగుపడుతోందని ఆయన కొనియాడారు. ఐసీడీఎస్ సూపర్వైజర్ హేమలత మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారం, ప్రీ-స్కూల్ విద్య, ఆరోగ్య సేవలను ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళా సంఘాల సిఏ వరంగంటి కవిత, అంగన్వాడి కార్యకర్త అరుణకుమారి, ఆయా ఉపేంద్ర, గర్భిణీ స్త్రీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# సూరిపల్లిలో యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత శిబిరం

**● నెక్కొండ యూనియన్ బ్యాంక్ బ్రాంచ్ ఫీల్డ్ ఆఫీసర్ ప్రదీప్**



**తొలి అక్షరం/నెక్కొండ ఫిబ్రవరి 13:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని సూరిపల్లి గ్రామంలో ప్రజల్లో చైతన్యం పెంపు సూరిపల్లి గ్రామపంచాయితీలో ఆర్థిక అక్షరాస్యత వారోత్సవం2026 సందర్భంగా అవగాహన శిబిరం నిర్వహించారు. ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ఆధ్వర్యంలో, మండల కౌన్సిలర్ బరిగెల మహేష్ సమన్వయంతో, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నెక్కొండ బ్రాంచ్ ఫీల్డ్ ఆఫీసర్ ప్రదీప్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. శిబిరంలో బ్యాంకు ఖాతా ప్రాముఖ్యత, కేవైసీ నవీకరణ అవసరం, అలాగే ప్రజల భద్రతకు తోడ్పడే కేంద్ర ప్రభుత్వ పథకాలపై వివరించారు. ముఖ్యంగా ప్రధానమంత్రి సురక్ష యోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, సుకన్య సమృద్ధి యోజన, వంటి పథకాల లాభాలను వివరించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తత అవసరమని, మోసాలకు గురైన వెంటనే సైబర్ హెల్ప్‌లైన్ 1930కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ముఖ్య అతిథిగా హాజరైన మండల ఎంపీడీఓ లావణ్య మాట్లాడుతూ, “ఆర్థిక అక్షరాస్యత ప్రతి కుటుంబానికి రక్షణ కవచం” అని పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్ గడ్డం రజితసురేష్, గ్రామ కార్యదర్శి రవళి, బ్యాంకు బీసీ శ్రీనివాస్, వార్డు సభ్యులు, మహిళా సంఘాలు, ఆశా కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ప్రజల్లో ఆర్థిక చైతన్యం పెంపు దిశగా ఈ శిబిరం సార్థకంగా నిలిచింది.

# నర్సంపేట గడ్డ.. కాంగ్రెస్ అడ్డా...

**● నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్**




**తొలి అక్షరం/నెక్కొండ ఫిబ్రవరి 13:** వరంగల్ జిల్లా నర్సంపేట మున్సిపాలిటీలో 29వ, వార్డు అభ్యర్థి వేముల సంధ్య-సాంబయ్య గెలుపొందగా సన్మానించిన నెక్కొండ గ్రామ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ , నెక్కొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, నర్సంపేట మున్సిపాలిటీ ఎన్నికలలో నర్సంపేట గడ్డ కాంగ్రెస్ దే అడ్డ అలా చాటిన కాంగ్రెస్ పార్టీ దాదాపుగా అన్ని వార్డులు మరియు కార్పొరేటర్ సీటు ను గెలుచుకోవడం జరిగింది. నర్సంపేట అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే మాధవ రెడ్డికి కాంగ్రెస్ తరఫున కౌన్సిలర్‌గా గెలుపొందిన రామానంద్‌కు శుభాకాంక్షలు తెలియడం జరిగింది.

# కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి జీవనజ్యోతి పథకం ఎస్‌బిఐ బ్రాంచ్ ద్వారా రెండు లక్షల రూపాయల పంపిణీ

**● నెక్కొండ ఎస్ బి ఐ బ్రాంచ్ మేనేజర్ ఐలయ్య**




**తొలి అక్షరం/నెక్కొండ ఫిబ్రవరి 13:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం దీక్షకుంట గ్రామంలో కొద్ది రోజుల క్రితం విష జ్వరంతో మరణించినటువంటి కీ.శే అనంతగిరి రాణి నెక్కొండ ఎస్బిఐ బ్రాంచ్ లో ప్రధానమంత్రి జీవన్ జ్యోతి కేంద్ర ప్రభుత్వ పథకం రిజిస్టర్ చేసుకొని ఉండడం జరిగింది. కాబట్టి అనంతగిరి రాణి నామినీ అయినటువంటి అనంతగిరి బిక్షపతి కి 2 లక్షల రూపాయలు ఖాతాలో జమ చేయడం జరిగింది. దీనికి బిక్షపతి హర్షం వ్యక్తం చేస్తూ, ఈ యొక్క ఆర్థిక భరోసాని వారి పిల్లల చదువులకు ఉపయోగించుకుంటామని, ఈ సందర్భంగా నెక్కొండ ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్ ఐలయ్య కి మరియు నెక్కొండ మండల సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్ మహేష్ కి కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ బి ఐ బ్రాంచ్ మేనేజర్ ఐలయ్య మాట్లాతూ ఈ యొక్క కేంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమానికి నెక్కొండ మండల ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్ ఐలయ్య మరియు ఫీల్డ్ ఆఫీసర్ రఘునందన్ గారు సి ఎఫ్ కౌన్సిలర్ బరిగెల మహేష్, సి, ఏ ఏకంబరం తదితరులు పాల్గొనడం జరిగింది.

# జాతీయ మహిళా దినోత్సవం నేడు చెట్లకు సంరక్షణ చేసి నీళ్ళు పోసిన వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య



**తొలి అక్షరం/నెక్కొండ ఫిబ్రవరి 13:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణంలో నాడు కలెక్టర్ ప్రావీణ్య మేడం మరియు బాల్య మిత్రులు వారితో వన ప్రేమికుడు జాతీయ అవార్డు గ్రహీత నల్లగొండ సమ్మయ్య పనస పండ్ల మొక్కను మేడి పండ్ల మొక్కలను నాటించడం జరిగింది. నేడు జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వన ప్రేమికుడు సమ్మయ్య చెట్లకు సంరక్షణ చేసి నీళ్లు పోయడం జరిగింది. ఈ సందర్భంగా వన ప్రేమికుడు సమ్మయ్య మాట్లాడుతూ పర్యావరణం పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి చెట్లను పెంచాలని పిలుపునిచ్చారు. మహిళలందరికీ జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఉపాధ్యాయులు సురేందర్ రెడ్డి ఐలయ్య వెంకటేశ్వర్లు స్కావెంజర్ సైదాబీ తదితరు పాల్గొన్నారు.


# మానవత్వం చాటుకున్న కందిమల్ల గోపాల్ రెడ్డి, సర్పంచ్ నీర్నంల





**తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 13:** రామన్నపేట మండలం నీర్నంల గ్రామానికి చెందిన చిప్పలపల్లి. దుర్గ మరణించిన విషయాన్ని తెలుసుకున్న గ్రామ సర్పంచ్ కందిమల్ల గోపాల్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించినారు అనంతరం ఆమె ఒక్క చిన్న పిల్లలను చూసి చలించిపోయిచిన్నారులకు అండగా ఉంటామని హామీ ఇచ్చినారు ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్స్ ముత్యాల కిషన్ పెరమండ్ల నవీన్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఆవుల నరసింహ నాయకులు నోముల యాదగిరి ముత్యాల శివ చిప్పలపల్లి. ఉపేందర్ చిప్పలపల్లి పరశురాములు సర్వే శంకరయ్య నోముల శంకర్ తదితరులు పాల్గొన్నారు

# యూరియా కోసం రైతులకు తప్పని తిప్పలు



**తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 13:** రామన్నపేట మండల వ్యాప్తంగా యూరియా కొరత రైతులను తీవ్రంగా వేదిస్తుంది. మండలంలోని ఎరువుల డీలర్లకు ఎవరికైనా సరకు నిల్వ రాగానే డీలర్లు సిండికేటుగా ఏర్పడి సరుకు నిల్వలను పంచుకుని తమకు అనుకూలమైన రైతులకు మాత్రమే సరకు వచ్చిన విషయం తెలియజేసి వారికి మాత్రమే అమ్మకాలు చేస్తున్నారు. ఒకవేళ సరుకు నిల్వ మండలంలోని ఏ డీలరుకు వచ్చినా 10-15 నిమిషాలలోనే అయిపోతుంది. దీనివల్ల మిగతా రైతులకు యూరియా ఎపుడు వస్తుందో, ఎపుడు అయిపోతుందో సరైన సమాచారం ఉండకపోవడం వల్ల యూరియా యాప్ లో బుకింగ్ చేసుకోలేక పోతున్నారు. దురదృష్టవశాత్తూ ఈ విషయంలో సంబంధిత ప్రభుత్వ అధికారులు సరైన చర్యలు తీసుకోకపోవడం, లేదా అధికారుల కనుసన్నల్లోనే ఈ తతంగం జరుగుతుందా అని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ముందెన్నడు లేని విధంగా యూరియా కోసం పడిగాపులు కాస్తూ ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఏర్పడిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనివల్ల సాగు కాలంలో నిజమైన రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రైతులు రోజుల తరబడి యూరియా దొరకక ఖాళీ చేతులతో తిరిగి వెళ్తుండటంతో వ్యవసాయ పనులు ఆలస్యమవుతున్నాయి. కావున, ఈ విషయంపై సంబందిత అధికారులు తక్షణమే విచారణ చేపట్టి సరైన పర్యవేక్షణ ద్వారా అందరు రైతులకు యూరియా సరిపడా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని మండలంలోని రైతులు, ప్రజలు కోరుతున్నారు.

# షాద్‌నగర్‌లో బీజేపీకి నిరాశాజనక ఫలితాలు

**పరాజయానికి నైతిక బాధ్యత నాదే..పట్టణ అధ్యక్షుడు హరి భూషణ్ పటేల్**



**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి 13:** 2026 మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం షాద్‌నగర్ మున్సిపాలిటీలో పార్టీ ఆశించిన ఫలితాలు రాకపోవడం పట్ల భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. పార్టీ జెండాను భుజాన వేసుకుని ఎన్నో సంవత్సరాలుగా కష్టపడిన కార్యకర్తల ఆశలను ఆశించిన స్థాయిలో నెరవేర్చునందుకు క్షమించగలరని కోరుతున్నాను. ఈ ఓటమి తమకు గొప్ప గుణపాఠం నేర్పిందని బాగోద్వేగానికి లోనయ్యారు. పార్టీ కోసం కుటుంబాలను పక్కనపెట్టి, ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూనే నిబద్ధతతో పోటీ చేసిన అభ్యర్థుల శ్రమ వృథా కాలేదని ఆయన పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో గెలుపోటములు సహజమని, ఈ ఫలితాలు పార్టీకి ఆత్మపరిశీలనకు అవకాశం కల్పించాయని అన్నారు. షాద్ నియోజకవర్గంలో ప్రజాప్రతినిధులు ఉన్నప్పటికీ, 28 వార్డుల్లో కనీస స్థాయిలో విజయం సాధించలేకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. ఈ పరాజయానికి పూర్తి నైతిక బాధ్యత తనదేనని అంగీకరించారు. కార్యకర్తలు నిరుత్సాహపడవద్దని, పార్టీ సిద్ధాంతాలు బలమైనవని, ప్రజాసేవే తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ప్రజల మధ్యకి మరింత విస్తృతంగా వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారాల కోసం మరింత కృషి చేస్తామని చెప్పారు. పార్టీ సిద్ధాంతం కోసం పోరాడిన ప్రతి కార్యకర్తలకు, షాద్‌నగర్ పట్టణ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈసారి అవకాశం ఇవ్వకపోయినా తమ సేవలు ఎప్పటికీ కొనసాగుతాయని హామీ ఇచ్చారు. తన వల్ల ఏవైనా లోపాలు జరిగి ఉంటే క్షమించాలని వినమ్రంగా కోరారు.

# ఎరువుల దుకాణాలను పరిశీలించిన ఏజాజ్ అలీ ఖాన్ వ్యవసాయ అధికారి రామన్నపేట

**తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 13:** రామన్నపేట మండల వ్యాప్తంగా మండల వ్యవసాయ అధికారి ఎజాజ్ అలీ ఖాన్ వివిధ రకాల ఎరువుల దుకాణాలను పరిశీలించి రికార్డులను పరిశీలించినారు రైతులకు అన్ని రకాల బిల్ షీట్స్ తప్పకుండా ఇవ్వాలని మినిట్స్ లో తప్పకుండా వారి దగ్గర ఉన్న ప్రతి వస్తువును వాటి ధరలను రాయాలని రైతులకు ఇబ్బందులకు గురి చేయకుండా చూడాలని తెలిపినారు



# ఫ్రీ మెట్రిక్ స్కాలర్షిప్‌లకు దరఖాస్తు చేసుకోవాలి

**- రెమిడాల బిక్షం ఏఎస్‌డబ్ల్యూఓ రామన్నపేట**



**తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 13:** ఐదో తరగతి నుంచి పదవ తరగతి చదువుతున్న అన్ని రకాల ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల ఎస్సీ విద్యార్థులు ఫ్రీ మెట్రిక్స్ స్కాలర్షిప్స్ దరఖాస్తు చేసుకోవాలని రామన్నపేట ఏ ఎస్ డబ్ల్యూ ఓ రేమిడాల .బిక్షం పత్రికా ప్రకటనలో తెలిపినారు ప్రతి ప్రైవేట్ పాఠశాల హెడ్మాస్టర్ ప్రతి ప్రభుత్వ పాఠశాల హెడ్మాస్టర్ వారి పాఠశాలలో చదువుతున్న 5వ తరగతి నుంచి పదవ తరగతి ఎస్సీ విద్యార్థులకు ఫ్రీ మెట్రిక్స్ స్కాలర్షిప్ గురించి అవగాహన కల్పించి 2026 27 సంవత్సరం గాను ఆన్లైన్లో దరఖాస్తు చేయించాలని తెలిపినారు

# బీఆర్ఎస్ గెలుపులో కార్యకర్తల పాత్ర మరువలేనిది

**కారు గుర్తుకు ఓటు వేసిన ప్రతి ఓటర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు**

**గెలుపొందిన కౌన్సిలర్లకు అభినందనలు**

**ఓడిన కౌన్సిలర్ అభ్యర్థులు అధైర్య పడవలసిన అవసరం లేదు**

**గెలిచిన కౌన్సిలర్లు ప్రజాసేవకే ప్రాధాన్యత నివ్వాలి: మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్**




**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి 13:** షాద్ నగర్ మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు గెలుపుకు పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు తీవ్రంగా శ్రమించారని, వారి పాత్ర వెలకట్టలేనిదని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం వెలువడిన మున్సిపల్ ఫలితాలపై తమ అభిప్రాయాన్ని పంచుకున్నారు. 28 స్థానాలకు గాను 11 స్థానాలను గెలుచుకున్నామని, మిగతా స్థానాలలో గట్టి పోటీ ఇచ్చి పార్టీ సత్తాను చాటామని తెలిపారు. గెలుపొందిన కౌన్సిలర్లు ప్రజా సేవలో తరించాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల పక్షాన నిలవాలని ఆకాంక్షిస్తూ అభినందనలు తెలిపారు. ఓడిన కౌన్సిలర్ అభ్యర్థులు అధైర్య పడవలసిన అవసరం లేదని, పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు. మున్సిపాలిటీలో తిరుగులేని శక్తిగా బీఆర్ఎస్ పార్టీ ఉందని విషయం ఎన్నికల ద్వారా తేటతెల్లమైందని, రానున్న రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.

# మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో ఆంగ్లభాష దినోత్సవం




**● పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి**

**తొలి అక్షరం/నెక్కొండ ఫిబ్రవరి 13:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత ఆంగ్ల భాషా దినోత్సవం' సరోజినీ నాయుడు జన్మదినం సందర్భంగా ఆంగ్లభాషా దినోత్సవం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నెక్కొండలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి అధ్యక్షత వహించి మాట్లాడుతూ సరోజినీ నాయుడు భారత స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొనిన గొప్ప వీరవనిత అని మహాత్మా గాంధీ జవహర్లాల్ నెహ్రూ వంటి నాయకులతో కలిసి పనిచేసే వారి చేత అనేక ప్రశంసలు పొందినారు స్వాతంత్రానికి పూర్వము ఇతర దేశాలలో భారత రాయబారిగా అనేక సమావేశాలలో పాల్గొని భారతదేశం యొక్క ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా ఇనుమడింపజేశారు ఆంగ్ల భాషకు ఎంతగానో సేవ చేసిన గొప్ప మహనీయురాలని అదేవిధంగా



దేశానికి స్వాతంత్రం అనంతరం ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి గవర్నర్గా కూడా పనిచేశారని ఆంగ్లభాషలో అనేక రచనలు చేసినందుకుగాను ఈమెకు భారత కోకిల అనే బిరుదు కూడా అందుకోవడం జరిగినది ఈ సందర్భంగా ఆమె చేసిన సేవలను ఈ సభాముఖంగా కొనియాడారు అదేవిధంగా ఆంగ్లభాష ఉపాధ్యాయులు లక్ష్మణ్ గారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 13వ తేదీని ఆంగ్లభాష దినోత్సవం గా జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు అదేవిధంగా సరోజిని నాయుడు ఇంగ్లీష్



భాషాభివృద్ధిలో భాగంగా అనేక సభలు సమావేశాల్లో మరియు స్వాతంత్ర పోరాట సమావేశాల్లో కూడా పాల్గొని ఆంగ్ల భాషలో అనర్గళంగా ఉపన్యాసాలు ఇచ్చి భారతీయులలో స్వాతంత్ర్యకాంక్ష రగిలించారని ఎంతోమందికి ఆదర్శంగా నిలిచారని ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సురేందర్ రెడ్డి ఉమా కుబ్రా ఐలయ్య వెంకటేశ్వర్లు అన్నపూర్ణ తిరుపతి లక్ష్మి రామ్మోహన్ మరియు ఈ సమావేశ సమన్వయకర్త పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న కుమారి సోనాలిక మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# మానుకోట కేసముద్రం మున్సిపల్ కురుక్షేత్రం

**'ఎక్స్-అఫీషియో' ఓట్లే అసలు బ్రహ్మాస్త్రం.. గెలుపోటములను శాసించనున్న నలుగురు నేతలు!**

**మానుకోట కేసముద్రం మున్సిపల్ కురుక్షేత్రం: 'పీఠం' కోసం నువ్వా-నేనా?**

**కింగ్ మేకర్ల చేతిలో 'కీ': 19 మార్కు చేరాలంటే ఐదుగురు స్వతంత్రులే దిక్కు.. పెరిగిన డిమాండ్!**

**కాంగ్రెస్ సంచలన ఆఫర్: చైర్మన్ అభ్యర్థి బాలు చౌహాన్ ఓటమితో, స్వతంత్రుడికే పట్టం కట్టేందుకు 'హస్తం' సిద్ధం.**

**శంకర్ నాయక్ 'కూతురు' సెంటిమెంట్: తేజస్విని కోసం సర్వశక్తులు ఒడ్డుతున్న మాజీ ఎమ్మెల్యే.. మొండిపట్టుతో పావులు.**

**ఎక్స్-అఫీషియో ఉత్కంఠ: ఎమ్మెల్యే, ఎంపీ ఐం ఎమ్మెల్సీ, ఎంపీ.. డిసైడింగ్ ఫ్యాక్టర్‌గా నిలవనున్న పెద్దల ఓట్లు.**

**కేసముద్రం 'టై' సెగ: అటు ఇటు సమాన బలం.. ఫలితం తేలాలంటే ఈ నెల 16 వరకు వేచి చూడాల్సిందే!**









**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ ఫిబ్రవరి 13:** మహబూబాబాద్ (మానుకోట): మున్సిపల్ ఎన్నికల ఫలితాలు మానుకోట గడ్డపై రాజకీయ అగ్నిని రాజేశాయి. 36 వార్డుల్లో ఏ ఒక్క పార్టీకి స్పష్టమైన ఆధిక్యం లభించకపోవడంతో, మున్సిపల్ పీఠం దక్కించుకోవడం ఇప్పుడు ఒక చదరంగం ఆటగా మారింది. మేజిక్ ఫిగర్ 19 సాధించేందుకు ఇటు కాంగ్రెస్, అటు బిఆర్ఎస్ పార్టీలు తమ వ్యూహాలకు పదును పెడుతున్నాయి. ఫలితాలు వచ్చిన గంటల వ్యవధిలోనే 'క్యాంపు' రాజకీయాలు, బుజ్జగింపులు, ఆఫర్ల పర్వం ఊపందుకుంది. **ఒక్క ఓటు.. కోటి విలువ!** కాంగ్రెస్ పార్టీకి సిపిఎం మద్దతుతో కలిపి 16 మంది బలం ఉండగా, బిఆర్ఎస్ కి సిపిఐ అడుగుజాడల్లో 14 మంది సభ్యులు ఉన్నారు. బిజెపి మద్దతు బిఆర్ఎస్ వైపు మొగ్గు చూపే అవకాశాలు ఉన్నాయన్న ఊహాగానాలు రాజకీయ వర్గాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ఈ తరుణంలో ఐదుగురు స్వతంత్రులే ఇప్పుడు 'కింగ్ మేకర్లు'. తమ చైర్మన్ అభ్యర్థి బాలు చౌహాన్ అనూహ్యంగా ఓడిపోవడంతో, ఎలాగైనా పీఠాన్ని నిలబెట్టుకోవాలన్న పట్టుదలతో కాంగ్రెస్ ఉంది. ఇందుకోసం స్వతంత్రుల్లో ఒకరికి చైర్మన్ పదవిని ఆఫర్ చేసినట్లు తెలుస్తోంది. అధికార పార్టీ వేస్తున్న ఈ ఎత్తుగడ ఇప్పుడు సంచలనంగా మారింది. **వ్యూహకర్తగా మాజీ ఎమ్మెల్యే.. కుమార్తె కోసమే పోరాటం!** బిఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్సాహం నింపేందుకు మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ రంగంలోకి దిగారు. తన కుమార్తె తేజస్విని 20వ వార్డు నుంచి విజయం సాధించడంతో, ఆమెను మున్సిపల్ చైర్ పర్సన్ చేయడమే లక్ష్యంగా ఆయన రాజీలేని పోరాటం చేస్తున్నారు. శంకర్ నాయక్ శైలికి తగ్గట్టుగానే 'ఏ మార్గంలో అయినా సరే' అధికారాన్ని చేజిక్కించుకోవాలని ఆయన పక్కా ప్లాన్‌తో ముందుకు సాగుతున్నారు. **తీర్పు చెప్పనున్న ఎక్స్-అఫీషియో ఓట్లు!** మహబూబాబాద్, కేసముద్రం రెండు చోట్లా ఫలితాలు హోరాహోరీగా రావడంతో ఎక్స్-అఫీషియో ఓట్లు ఇప్పుడు నిర్ణయాత్మక శక్తులుగా మారాయి. కాంగ్రెస్ వైపు మురళీనాయక్, బలరాం నాయక్ బలం ఉండగా.. బిఆర్ఎస్ వైపు తక్కెళ్ళపల్లి రవీందర్ రావు, వద్దిరాజు రవిచంద్ర ఓట్లు ఉన్నాయి. ఇద్దరి బలం సమానంగా ఉండటంతో, వీరు ఏ మున్సిపాలిటీలో తమ ఓటును వినియోగిస్తారనే దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఈ నెల 16న చైర్మన్ ఎన్నిక జరిగే వరకు మానుకోట నియోజకవర్గంలో రాజకీయ సెగలు చల్లారేలా కనిపించడం లేదు.



# షాద్‌నగర్ మున్సిపల్ పీఠం కాంగ్రెస్ ఖాతాలో...

**● 28 వార్డుల్లో కాంగ్రెస్ 15 స్థానాలు, బి ఆర్ఎస్ 11 , బీజేపీ 1, స్వతంత్రులకు 1 విజయం**

**తొలి అక్షరం/షాద్ నగర్ ఫిబ్రవరి 13:** ఉత్కంఠభరితంగా సాగిన షాద్‌నగర్ మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ మెజారిటీ సాధించింది.మొత్తం 28 వార్డుల్లో కాంగ్రెస్ 15 స్థానాలు గెలుచుకుని మున్సిపల్ పీఠాన్ని దక్కించుకుంది. భారత రాష్ట్ర సమితి 11 స్థానాల్లో విజయం సాధించి గట్టి పోటీ ఇచ్చింది. భారతీయ జనతా పార్టీ ఒక స్థానంలో విజయం నమోదు చేసింది. ఒక స్వతంత్ర అభ్యర్థి గెలుపొందారు.ఉదయం నుంచే ఉత్కంఠ పట్టణంలోని మినీ స్టేడియంలో శుక్రవారం ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమైంది.ఒకటో వార్డులో తొలుత ఫలితాల ప్రకటనలో గందరగోళం నెలకొంది.ఓట్ల కట్ట మిగిలిపోవడంతో తిరిగి లెక్కించగా బీఆర్ఎస్ అభ్యర్థి గౌస్ జాన్ గెలుపు ఖరారైంది. **విడతలవారీగా ఫలితాలు** బేసి సంఖ్య వార్డుల తొలి విడతలో కాంగ్రెస్ 8, బీఆర్ఎస్ 5, బీజేపీ 1 స్థానాలు గెలుచుకున్నాయి.సరి సంఖ్య వార్డుల రెండో విడతలో కాంగ్రెస్ 7, బీఆర్ఎస్ 6 స్థానాలు దక్కించుకోగా, ఒక స్థానం స్వతంత్ర అభ్యర్థి ఖాతాలోకి వెళ్లింది. **వార్డుల వారీ ఫలితాలు** కాంగ్రెస్ (15): 2, 5, 6, 7, 10, 12, 13, 14, 15, 17, 18, 23, 24, 25, 27 బీఆర్ఎస్ (11): 1, 3, 4, 11, 16, 19, 20, 21, 22, 26, 28 బీజేపీ (1): 9 స్వతంత్రుడు (1): 8 **రాజకీయ విశ్లేషణ** మున్సిపల్ పీఠం కోసం ప్రధానంగా కాంగ్రెస్‌బీఆర్ఎస్ మధ్య పోటీ సాగింది. క్షేత్రస్థాయిలో నిర్వహించిన ప్రచారం, వర్గాల వారీ వ్యూహాలు ఫలితాల్లో ప్రతిఫలించినట్లు రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ఆధిక్యం సాధించింది.బీఆర్ఎస్ కూడా గట్టి పోటీ ఇచ్చి పట్టణంలో తన పట్టు కొనసాగించుకుంది. బీజేపీ గత ఎన్నికలతో పోలిస్తే ఈసారి ఖాతా తెరవడం గమనార్హం.స్వతంత్ర అభ్యర్థి విజయం స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఒకటవ వార్డు అభ్యర్థి గౌస్ జానీ మెజారిటీ 313 పార్టీ బి ఆర్ ఎస్ రెండవ వార్డ్ అభ్యర్థి బచ్చలి నరేష్ మెజారిటీ 150 పార్టీ కాంగ్రెస్ మూడవ వార్డు అభ్యర్థి అశోక్ యాదవ్ మెజారిటీ 546 పార్టీ బి ఆర్ ఎస్ నాలుగవ వార్డ్ అభ్యర్థి చల్లా వాణి మెజారిటీ.. 323 పార్టీ.. బీఆర్ఎస్ ఐదవ వార్డ్ అభ్యర్థి సింగపాగ శిరీష మెజారిటీ.. 31 పార్టీ కాంగ్రెస్ ఆరవ వార్డు అభ్యర్థి రాజు నాయక్ మెజారిటీ.. 371 పార్టీ కాంగ్రెస్ ఏడవవార్డు అభ్యర్థి కొప్పునూరు ప్రవీణ్ కుమార్.. మెజారిటీ 636 పార్టీ కాంగ్రెస్ ఎనిమిదవ వార్డు అభ్యర్థి సుధీర్ మెజారిటీ 76 స్వతంత్ర అభ్యర్థి 9వ వార్డు అభ్యర్థి ప్యాట అశోక్ కుమార్ మెజారిటీ.. 199 పార్టీ.. బిజెపి పదవ వార్డు అభ్యర్థి.. నడి కూడా శ్రావణి మెజారిటీ.. 150 పార్టీ కాంగ్రెస్ 11వ వార్డు అభ్యర్థి పిల్లి శారద మెజారిటీ 181 పార్టీ బి ఆర్ ఎస్ 12వ వార్డు అభ్యర్థి కలంకార్ దిలీప్ కుమార్ మెజారిటీ.. 114 పార్టీ కాంగ్రెస్ 13వ వార్డు అభ్యర్థి రిజ్వానా బేగంమెజారిటీ.. 152 పార్టీ కాంగ్రెస్ 14వ వార్డు అభ్యర్థి అందె మోహన్ మెజారిటీ 767 పార్టీ కాంగ్రెస్ 15వ వార్డు అభ్యర్థి మరియంబేగం మెజారిటీ 176 పార్టీ కాంగ్రెస్ 16వ వార్డు అభ్యర్థి ఒగ్గు విజయలక్ష్మి మెజారిటీ 436 పార్టీ బి ఆర్ ఎస్ 17వ వార్డు అభ్యర్థి నజీయాబేగం మెజారిటీ 217 పార్టీ కాంగ్రెస్ 18వ వార్డు అభ్యర్థి సంతోషి బాయి మెజారిటీ.. 121పార్టీ కాంగ్రెస్ 19వ వార్డు అభ్యర్థి ఆరిఫా బేగం మెజారిటీ 230 పార్టీ బిఆర్ఎస్ 20వ వార్డు అభ్యర్థి పినమోని గోపాల్.. మెజారిటీ.. 288 పార్టీ బి ఆర్ ఎస్ 21వ వార్డు అభ్యర్థి జీటీ వసంత మెజారిటీ 53 పార్టీ బిఆర్ఎస్ 22వ వార్డు అభ్యర్థి నడికుడ అనిత మెజారిటీ 45 పార్టీ బి ఆర్ ఎస్ 23వ వార్డు అభ్యర్థి అగునూరు బసవేశ్వర్ మెజారిటీ 187 పార్టీ కాంగ్రెస్ 24 వ వార్డు అభ్యర్థి అగ్గనూరు విశాల మెజారిటీ 42 పార్టీ కాంగ్రెస్ 25 వ వార్డు అభ్యర్థి సి. పెంటయ్య మెజారిటీ.. 8 పార్టీ కాంగ్రెస్26వ వార్డుఅభ్యర్థి బుర్ర శివమెజారిటీ 303పార్టీ బి ఆర్ ఎస్27వ వార్డుఅభ్యర్థి మురళీ మోహన్ (అప్పి)మెజారిటీ.. 103పార్టీ కాంగ్రెస్28వ వార్డుఅభ్యర్థి చేగూరు లక్ష్మీప్రసన్నమెజారిటీ.. 496పార్టీ బి ఆర్ ఎస్..





